ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 16.03.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. నాలుగు రాష్ట్రాలతో పాటు, 1 కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూలును కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది.

2. ప్రజలు ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు వేగాన్ని నియంత్రించాలని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ కోరారు.

3. దేశ క్రీడా ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊతం అందించడానికి ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యాన్ని పెంచాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పిలుపునిచ్చారు.

4. బీహార్, తూర్పు ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఒడిశా, ఉత్తరాఖండ్‌లలో ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్ల వర్షం కురుస్తుందని హెచ్చరిస్తూ భారత వాతావరణ శాఖ ఆయా ప్రాంతాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

----------------------

**EC-ASSEMBLY ELECTION**

నాలుగు రాష్ట్రాలతో పాటు, 1 కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూలును కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. అస్సాం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలను ఒకే దశలో నిర్వహించనున్నట్లు ప్రకటించింది. పశ్చిమ బెంగాల్లో రెండు దశల్లో పోలింగ్ జరుగుతుంది. ఎన్నికల ప్రధాన కమీషనర్ జ్ఞానేష్ కుమార్ - న్యూ ఢిల్లీలో ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తూ ఈ వివరాలను వెల్లడించారు. అస్సాం, కేరళ, పుదుచ్చేరి లో ఏప్రిల్ 9న పోలింగ్ జరుగుతుంది. తమిళనాడులో ఏప్రిల్ 23న, పశ్చిమ బెంగాల్ లో ఏప్రిల్ 23, 29

తేదీలలో రెండు దశల్లో పోలింగ్ జరుగుతుంది. మొదటి దశలో 152 అసెంబ్లీ నియోజకవర్గాల్లో, రెండో దశలో 142 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఓటింగ్ జరుగుతుందని జ్ఞానేష్ కుమార్ తెలియజేశారు.

**BYTE - GYANESH KUMAR**

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 824 నియోజకవర్గాలకు సంబంధించి 17 కోట్ల మందికి పైగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునే అర్హత కలిగి ఉన్నారు.వాటిలో పశ్చిమ బెంగాల్ లో 6 కోట్లకు పైగా, తమిళనాడులో 5 కోట్లకు పైగా, కేరళలో దాదాపు 3 కోట్ల మంది, అస్సాంలో 2 కోట్లకు పైగా, పుదుచ్చేరిలో 9 లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారు. అలాగే, మొత్తం 2 లక్షలకు పైగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తారని, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతంలో ఎన్నికల నిర్వహణ కోసం సుమారు 25 లక్షల మంది ఎన్నికల సిబ్బందిని నియమించనున్నట్లు జ్ఞానేష్ కుమార్ తెలిపారు.

**NSD**

**---------------------------**

**MORN.EC-BY-POLLS**

ఆరు రాష్ట్రాల్లోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలను ఎన్నికల సంఘం ప్రకటించింది. గోవాలోని పోండా, గుజరాత్‌లోని ఉమ్రేత్, కర్ణాటకలోని బాదామి, దావణగెరె దక్షిణం, మహారాష్ట్రలోని రాహురి, బారామతి, నాగాలాండ్‌లోని కోరిడాంగ్, త్రిపురలోని ధర్మనగర్ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడదల చేసింది. నిన్న సాయంత్రం న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ మాట్లాడుతూ... గోవా, కర్ణాటక, నాగాలాండ్, త్రిపుర ఉప ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ ఏప్రిల్ 9న జరుగుతుందని తెలిపారు. గుజరాత్, మహారాష్ట్ర ఉప ఎన్నికల నోటిఫికేషన్ ఈ నెల 30న జారీ అవుతుందని, పోలింగ్ ఏప్రిల్ 23న జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు మే 4న జరుగుతుందని ఆయన తెలిపారు.

**BYTE- GYANESH KUMAR**

జనవరి 28న జరిగిన విమాన ప్రమాదంలో ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ మరణించడంతో బారామతి అసెంబ్లీ స్థానం ఖాళీ అయ్యింది. అహిల్యానగర్ జిల్లాలోని రాహురి అసెంబ్లీ స్థానం, బీజేపీ ఎమ్మెల్యే శివాజీరావు కర్డిలే మరణంతో ఖాళీ అయ్యింది.

**NSD**

---------------------------

**GADKARI-SAFETY CAMPAIGN**

ప్రజలు, ముఖ్యంగా యువత ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు వేగాన్ని నియంత్రించాలని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ కోరారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లోని సింబయోసిస్ ఆడిటోరియంలో జరిగిన రోడ్డు భద్రతా ప్రచార కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. ప్రాణాలను కాపాడుకోవడానికి రోడ్డుపై క్రమశిక్షణ చాలా అవసరమని అన్నారు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల ఏటా 50 వేల మరణాలు సంభవిస్తుండగా, సీటు బెల్టులు ధరించకపోవడం వల్ల 26 వేల మరణాలు సంభవిస్తున్నాయని చెప్పారు. ప్రాణాలను కాపాడుకోవడానికి రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

**NSD**

---------------------------

**RAJANTH-POLO**

దేశ క్రీడా ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊతం అందించడానికి ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యాన్ని పెంచాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పిలుపునిచ్చారు. ప్రభుత్వం అనేక కార్యక్రమాల ద్వారా దేశంలో క్రీడా సంస్కృతిని పెంపొందిస్తోందని, ఇక్కడ అథ్లెట్లు, యువతకు అవకాశాలు వనరులు లభిస్తాయని వివరించారు. న్యూఢిల్లీలో జరిగిన ఆదిత్య బిర్లా స్మారక పోలో కప్ ఫైనల్ సందర్భంగా జరిగిన సభలో ప్రసంగిస్తూ రాజ్‌నాథ్ సింగ్ ఈ విషయాన్ని తెలిపారు. ఖేలో ఇండియా, టార్గెట్ ఒలింపిక్ పోడియం పథకం వంటి కార్యక్రమాలు యువత రాణించడానికి కొత్త వేదికను అందించాయని రక్షణ మంత్రి పేర్కొన్నారు. జాతీయ క్రీడా పాలన చట్టం, ఖేలో

భారత్ విధానం ప్రతిభావంతులైన అథ్లెట్లకు అపారమైన ప్రయోజనాలను అందించనున్నాయని అన్నారు. పోలో కేవలం బలం, వేగం క్రీడ కాదని, లయ, వ్యూహం, సమన్వయం, క్రమశిక్షణ, ధైర్యం సమ్మేళనమని రాజ్ నాథ్ సింగ్ అభివర్ణించారు.

**NSD**

---------------------------

**ఇంటర్**

తెలంగాణాలో ఈ రోజు జరగనున్న ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ 2కి Set:-A ప్రశ్నాపత్రం ఎంపిక చేశారు. విద్యార్థులు గమనించగలరు.

**DESK**

---------------------------

**ASSEMBLY SESSION**

ఈరోజు నుంచి తెలంగాణ శాసనసభ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. తొలి రోజు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించిన అనంతరం బుధవారానికి వాయిదా పడతాయి. 18న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగుతుంది. 19న ఉగాది కావడంతో 20 వ తేదీన వార్షిక బడ్జెట్ ను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సభలో ప్రవేశపెట్టనున్నారు. 21న రంజాన్, 22వ తేదీ ఆదివారం కావడంతో సభ తిరిగి 23న ప్రారంభమయ్యే అవకాశం ఉంది. తొలి రోజు గవర్నర్ ప్రసంగం అనంతరం సభ వాయిదా పడిన వెంటనే సభా కార్యక్రమాలను నిర్ణయించడానికి "మంత్రి మండలి" సమావేశం కానుంది. ఈ నెల 30 వరకు సమావేశాలు జరిగే అవకాశం ఉంది.

**DESK**

---------------------------

**EVE-IMD WEATHER**

బీహార్, తూర్పు ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఒడిశా, ఉత్తరాఖండ్‌లలో ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్ల వర్షం కురుస్తుందని హెచ్చరిస్తూ భారత వాతావరణ శాఖ ఆయా ప్రాంతాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాబోయే రెండు రోజుల్లో అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయలలో కూడా భారీ వర్షాలు కురుస్తాయని ఆ శాఖ పేర్కొంది. బీహార్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, లద్దాఖ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, దేశంలోని ఈశాన్య ప్రాంతాలలో రాబోయే రెండు, మూడు రోజుల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని IMD తెలిపింది.

**NSD**

**--------------------------**

**MORN.ODISHA - TORNADO**

ఒడిశాలో, నిన్న మయూర్భంజ్ జిల్లాలో టోర్నడో సంభవించడంతో ఇద్దరు మరణించారు, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. రెండు వందలకు పైగా ఇళ్ళు దెబ్బతిన్నాయి. తీవ్రంగా గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. మరో నలభై మంది స్వల్ప గాయాలతో బయటపడ్డారు. జిల్లాలోని పన్నెండు గ్రామాలలో బలమైన గాలులు వీయడంతో చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. జిల్లాలోని కరంజియా బ్లాక్ పరిధిలోని కియా, కంకడ గ్రామాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి నాలుగు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించింది.

**NSD**

**--------------------------**

**EC-ASSEMBLY ELECTION**

The Election Commission of India today announced that Assembly elections in Assam, Keralam, Puducherry and Tamil Nadu will be held in a single phase, while polling in West Bengal will take place in two phases. Announcing the poll schedule in New Delhi, Chief Election Commissioner Gyanesh Kumar said voting in Assam, Keralam and Puducherry will be held on 9th of April, while in Tamil Nadu polling will take place on 23rd.

In West Bengal, voting will be conducted in two phases on 23rd and 29th of April. The first phase in the state will cover 152 Assembly constituencies and

the second phase will cover 142 constituencies. Counting of votes for all four states and the Union Territory will be held on the 4th of May. Mr Kumar said, with the announcement of the poll schedule, the Model Code of Conduct has come into force with immediate effect in the states and the Union Territory.

**(BYTE- GYANESH KUMAR)**

Mr Kumar said, over 17 crore people are eligible to vote in the elections to five assemblies covering 824 constituencies. This includes over 6 crore voters in West Bengal, more than 5 crore in Tamil Nadu, nearly three crore in Keralam, over two crore in Assam and over nine lakh in Puducherry. He added that around more than two lakh polling stations will be set up and nearly 25 lakh election officials to be deployed across the states and the Union Territory.

**MK MP-I 16.03.2026**

**MORN.EC-BY-POLLS**

The Election Commission has announced bye-elections to eight Assembly Constituencies spread across six states. The Assembly Constituencies are Ponda seat in **Goa**, Umreth in **Gujarat**, Bagalkot and Davanagere South in **Kartnataka**, Rahuri and Baramati in **Maharashtra**, Koridang in **Nagaland** and Dharmanagar seat in **Tripura**. During a press conference in New Delhi last evening , Chief Election Commissioner Gyanesh Kumar said, the notification for bypoll in Goa, Karnataka, Nagaland and Tripura will be issued today and polling will be held on 9th of April. The notification for by-election in Gujarat and Maharashtra will be issued on 30th of this month and voting will take place on 23rd of April. He said, the counting of votes will take place on 4th of May.

**(BYTE- GYANESH KUMAR)**

The Baramati Assembly seat fell vacant following the death of Deputy Chief Minister Ajit Pawar in a plane crash on 28th of January. The Rahuri Assembly seat in Ahilyanagar district became vacant following the demise of BJP MLA Shivajirao Kardile. <><><>

**ANAND/NIVEDITA BHORKAR/MUMBAI/CB/0439**

**SWATI::LAXMI EP-I 15.03.2026**

**GADKARI-SAFETY CAMPAIGN**

Union Road Transport and Highways Minister Nitin Gadkari urged people, especially youth, to strictly follow traffic rules and control speed while driving, saying discipline on the road is essential to protect life. The Minister was speaking at a Road Safety Campaign programme at the Symbiosis auditorium in Nagpur, Maharashtra, where he interacted with students. Marathi actor Amey Wagh and writer-director Nipun Dharmadhikari conducted the interview.

Mr Gadkari said many people treat roads like a circus after getting a vehicle and ignore speed limits and traffic signals, leading to accidents. He noted that about 50,000 deaths occur annually due to not wearing helmets, while 26,000 deaths happen because seatbelts are not used. He appealed to citizens to follow road safety rules to save lives. <><><>

**AMRATA FALKE/NAGPUR/MAIL/2048 HRS**

**SWATI EP-1**
**15/03/2026**
**RAJANTH-POLO**

Defence Minister Rajnath Singh has called for enhanced public-private partnership to provide renewed thrust to India's sports economy. He highlighted that the Government, through a series of initiatives, is fostering a sports culture within the country where athletes and youth have access to opportunities and, resources. Mr Rajnath Singh stated this while addressing a gathering during the Final of Aditya Birla Memorial Polo Cup in New Delhi today. The Defence Minister stated that initiatives such as Khelo India and the Target Olympic Podium Scheme coupled with the unprecedented development of sports infrastructure have provided the youth a new platform to excel and move forward. He added that the National Sports Governance Act and the Khelo Bharat Policy are set to yield immense benefits for talented athletes and these measures will foster greater transparency and accountability within sports organisations. Mr Singh dubbed Polo as not merely a sport of strength and speed, but a blend of rhythm, strategy, coordination, discipline, and courage. <><><>

**ANAND/2045**

**SWATI EP-I**

**15/03/2026**

**EVE-IMD WEATHER**

The India Meteorological Department (IMD) has issued an orange alert for thunderstorm accompanied with hailstorm at isolated places over Bihar, East Uttar Pradesh, Gangetic West Bengal, Jharkhand, Odisha and Uttarakhand tomorrow. The Met Department has also predicted heavy rainfall over Arunachal Pradesh, Assam and Meghalaya during the next two days. IMD has forecast thunderstorm accompanied with lightning and gusty winds over Bihar, Himachal Pradesh, Jammu and Kashmir, Ladakh, Odisha, Sub Himalayan West Bengal, Uttar Pradesh and North eastern parts of the country during the next two to three days. <><><>

**AMAN/SAUMYA/2008 HRS**

**MK MP-I 16.03.2026**

**MORN.ODISHA - TORNADO**

In Odisha, two persons were killed, several others got seriously injured and more than two hundred houses were damaged after a severe Nor’wester struck Mayurbhanj district yesterday. Strong winds uprooted several trees and electricity poles across at least twelve villages in the district. The seriously injured persons have been shifted to a nearby hospital, while about forty others sustained minor injuries. Kia and Kankada villages under Karanjia block in the district were among the worst affected. The impact of the storm was so strong that an autorickshaw and a scooter were lifted by the winds and thrown into a nearby water body. The state government has announced an ex-gratia of four lakh rupees each for the families of the deceased.

Meanwhile, the India Meteorological Department has issued an Orange Warning for Mayurbhanj district today forecasting thunderstorms with lightning, hail and gusty winds. A Yellow Warning has also been issued for Sundergarh, Keonjhar, Balasore and Bhadrak districts of Odisha.

**PRAKASH DASH/BHUBANESWAR/CB/0523HRS**